జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం | 18 | జనవరి | 2026 ◆ పేజీలు : 5

## కాంగ్రెస్ చేసిన అభివృద్దే మున్సిపాలిటీ గెలుపు

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలి: ఎమ్మెల్యే



**ఇల్లందు, జనవరి 17, ప్రజాజ్యోతి:** రాష్ట్ర ప్రజల ఆశీర్వాదాలు కొలువుతీరిన కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్దే మున్సిపాలిటీ గెలుపులో కీలకమని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మున్సిపల్ పరిధిలోని 4, 5 వార్డులలో ఎమ్మెల్యే ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎవరైనా ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజా ప్రభుత్వంలో

మిగతా 2 లో...



"కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ గా మారిన తర్వాత జరగనున్న తొలి ఎన్నికల్లో మేయర్ పదవిని ఎస్టీ జనరల్ కు కేటాయిస్తూ శనివారం తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అనూహ్యమైన ఈ రిజర్వేషన్ తో జిల్లా రాజకీయాల్లో సహజంగానే ఆసక్తి పెరిగింది. మేయర్ పీఠం ఎవరికి దక్కబోతోందన్న అంశంపై రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో కామ్రేడ్ గుగులోత్ ధర్మానాయక్ కుమార్తె విజయబాయి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. రాజకీయ వర్గాల సమాచారం ప్రకారం, తొలుత ఆమెకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ పదవిని ఇవ్వాలన్న ఆలోచన కూడా పరిశీలనలోకి వచ్చింది."

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి



5 లో..

కొత్తగూడెంకు కొత్త నాయకురాలి ఎంట్రీ..

# జడ్పీ కాదు.. మేయర్ పీఠమే..



## రైతు బాగుంటే.. రాష్ట్రం బాగుంటుంది

- అంకితభావంతో పని చేస్తే భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా ఉంటాం
- అవసరమైన ప్రతి ఒక్కరికి సంక్షేమం అందాల్సిందే
- మన దేశంలో ఉన్న వనరులు అవకాశాలు యువత ఏ దేశానికి లేదు
- 10 లక్షల ఎకరాలలో పామాయిల్ పంటను సాగు చేసే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం...
- నలుగురు ముఖ్యమంత్రులతో పనిచేశా ఎవరి ప్రత్యేకత వారిది
- భూమాతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది
- కోకోనట్ బోర్డ్....ఆయిల్ ఫామ్ రిఫైనరీ ల కోసం ప్రయత్నిస్తున్నాం
- శ్రీరామనవమి రోజు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రామాలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- రేవంత్ రెడ్డి కిందిస్థాయి నుంచి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన తీరు యువరాజకీయ వేత్తలకు స్ఫూర్తి.....రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత శాఖా మంత్రి తుమ్మల

3 లో...

## బీజాపూర్ లో ఎన్ కౌంటర్

- నలుగురు మావోయిస్టులు మృతి
- మృతి చెందిన వారిలో ఒక మహిళ, ముగ్గురు పురుషులు
- మావోయిస్టు కేడర్ డివిసిఏం దిలీప్ బెడ్జా మృతి
- ఏ కె-47, .303 రైఫిల్ వంటి గ్రేడెడ్ ఆయుధాలు స్వాధీనం





**చర్ల, జనవరి 17 (ప్రజాజ్యోతి):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా వాయువ్య ప్రాంతంలోని అటవీ-కొండ ప్రాంతాలలో మావోయిస్టుల నేషనల్ పార్క్ ఏరియా కమిటీకి చెందిన డి వి సి ఏం దిలీప్ బెడ్జా ఇతర సాయుధ మావోయిస్టుల ఉనికి గురించి సమాచారం ఆధారంగా, డి ఆర్ జి/కోబ్రా/ఎస్ టి ఎఫ్ సంయుక్త బృందం సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించిందని బీజాపూర్ పోలీసు సూపరింటెండెంట్ డాక్టర్ జితేంద్ర యాదవ్ తెలిపారు. సెర్చ్ ఆపరేషన్ సమయంలో

మిగతా 2 లో...

- వార్డుల రిజర్వేషన్లు ఖరారు
- చైర్ పర్సన్ గా బీసీ మహిళ
- పార్టీలో బాధ్యులు ఎవరు వైపు మొగ్గు చూపేనో!
- వార్డులలో కొందరి సిట్టింగ్ సానాలు కోల్పోయిన వైనం
- వేరే ప్రత్యామ్నాయం కోసం ఎదురు చూపులు
- ప్రజలు ఏ పార్టీని ఆదరించేనో
- ఎవరు చైర్ పర్సన్ అయ్యానో!





# పుర "పోరు" షురూ!

2 లో..

**ఇల్లందు, జనవరి 17, ప్రజాజ్యోతి:** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగానే ఓటర్ల జాబితాలో అభ్యంతరాలతో పాటు రాజకీయ పార్టీ నేతలతో అధికారులు సమావేశం నిర్వహించి తుది ఓటర్ల జాబితాను సైతం విడుదల చేయడం జరిగింది. ఇల్లందు మున్సిపాలిటీలో 24 వార్డులకు గానూ 33, 723 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 16,222.. మహిళలు 17,497..ఇతరులు నలుగురు ఉన్నారు. పురుషుల కంటే మహిళలు 1275 మంది అధికంగా ఉన్నారు. కాగా ఈనెల 17న మున్సిపల్ వార్డులలో రిజర్వేషన్లను ప్రకటించగా ఎస్టీ-2, ఎస్సీ-4, బీసీ-6, అన్ రిజర్వుడ్-12 గా ఖరారు చేశారు. అంతేకాకుండా మున్సిపల్ చైర్మన్ బీసీ మహిళకు కేటాయించారు. ఇక మున్సిపల్ పోరులో ఆ చైర్మన్ స్థానాన్ని ఎవరు అధిరోహించనున్నారనే ఉత్కంఠ నెలకొంది.

## కాంగ్రెస్ చేసిన అభివృద్దే మున్సిపాలిటీ గెలుపు





(మొదటి పేజీ తరువాయి...)

జరుగుతున్న అభివృద్ధి ప్రజల కళ్ళకు కనిపిస్తుందని, మీ ఓటుతో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. పదేళ్ళు పాలించిన నాయకులు ఒక్క ఇళ్ళు అయిన మున్సిపాలిటికి తెచ్చారా అని, బిఆర్ఎస్ నాయకులు ఇంటికి వస్తే అడుగమని సూచించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా ఉచిత విద్యుత్, సన్న బియ్యం, రేషన్ కార్డులు, వడ్డీలేని ఋణాలు వంటి మరెన్నో పధకాలను ప్రవేశ పెట్టడం వల్ల లబ్ధి పొందిన ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. అదేవిధంగా ఆయా వార్డులలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. అనంతరం తమ ఇండ్ల వద్దకు వచ్చిన ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, సీనియర్ నాయకులు కోరం సురేందర్, మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు యదలపల్లి అనసూయ, దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మాజీ వైస్ చైర్మన్ లు పులిగళ్ల మాధవరావు, సయ్యద్ జానీ పాషా, హరిహర క్షేత్ర ఆలయ కమిటీ చైర్మన్ గందె సదానందం, నాయకులు జాఫర్, సుదర్శన్ కోరి, పింగళి నరేష్, మేకల శ్యామ్, ఇది గణేష్, గోచికొండ శ్రీదేవి, పడిదల నవీన్, పత్తి రంజిత్, సర్పంచులు పాయం లలిత, పాయం స్వాతి, బానోత్ శారద,వల్లాల మంగమ్మ, మాజీ సర్పంచ్ కల్తీ పద్మ, కొండూరి నాగేష్, దండుగుల శివ, దాసు, పాయం ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజాపూర్ లో ఎన్ కౌంటర్

(మొదటి పేజీ తరువాయి...)

శనివారం ఉదయం నుండి ఉమ్మడి బృందం కు మావోయిస్టుల మధ్య అడపాదడపా కాల్పులు జరుగుతున్నాయి . సెర్చ్ ఆపరేషన్ సమయంలో, మధ్యాహ్నం వరకు ఎన్ కౌంటర్ స్థలం నుండి ఇద్దరు మావోయిస్టు కేడర్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత, సాయంత్రం మావోయిస్టులు భద్రతా దళాల మధ్య జరిగిన ఎన్ కౌంటర్ లో, ఒక మహిళా కేడర్ తో సహా మరో ఇద్దరు మావోయిస్టు కేడర్ల మృతదేహాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ విధంగా ఇప్పటివరకు జరిగిన ఆపరేషన్ లో, ఒక మహిళా నక్సలైట్ కేడర్ తో సహా మొత్తం 04 మంది మావోయిస్టు కేడర్ల మృతదేహాలు, ఏ కె –47 , .303 రైఫిల్ వంటి గ్రేడెడ్ ఆయుధాలను కూడా వారి నుండి స్వాధీనం చేసుకున్నారు. బస్తర్ రేంజ్ ఇన్ స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ సుందర్ రాజ్ పట్టిలింగం మాట్లాడుతూ, క్లిష్ట భౌగోళిక పరిస్థితులు నిరంతరం సవాలుతో కూడిన పరిస్థితులు ఉన్నప్పటికీ, డి ఆర్ జి , కోబ్రా ,ఎస్ టి ఎఫ్ సిబ్బంది సాయుధ మావోయిస్టు కేడర్ లపై నిరంతరం నిర్ణయాత్మక ఆపరేషన్లు నిర్వహిస్తున్నారని, క్రమశిక్షణ, వ్యూహాత్మక చతురత అసమాన ధైర్యాన్ని ప్రదర్శిస్తున్నారని అన్నారు. ప్రాథమిక గుర్తింపు వివరాలు ప్రకారం, మరణించిన మావోయిస్టు కేడర్లలో ఒకరు నేషనల్ పార్క్ ఏరియా కమిటీకి చెందిన మావోయిస్టు కేడర్ అయిన డి వి సి ఏం దిలీప్ బెడ్జా దిలీప్ గా గుర్తించబడ్డారు. ఎన్ కౌంటర్ లో మరణించిన ఇతర మావోయిస్టులు కూడా నేషనల్ పార్క్ ఏరియా కమిటీతో సంబంధం కలిగి ఉండే అవకాశం ఉంది వారిని గుర్తిస్తున్నారు. ఈ ప్రాంతంలో ఇంటెన్సివ్ సెర్చ్ ఆపరేషన్లు కొనసాగుతున్నాయి అని ఆపరేషన్ పూర్తయిన తర్వాత వివరణాత్మక నివేదికను విడిగా పంచుకుంటాము అని అధికారులు తెలియచేసారు .

# పుర "పోరు" షురూ!

**ఇల్లందు, జనవరి 17, ప్రజాజ్యోతి:** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగానే ఓటర్ల జాబితాలో అభ్యంతరాలతో పాటు రాజకీయ పార్టీ నేతలతో అధికారులు సమావేశం నిర్వహించి తుది ఓటర్ల జాబితాను సైతం విడుదల చేయడం జరిగింది. ఇల్లందు మున్సిపాలిటీలో 24 వార్డులకు గానూ 33, 723 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 16,222..మహిళలు 17,497..ఇతరులు నలుగురు ఉన్నారు. పురుషుల కంటే మహిళలు 1275 మంది అధికంగా ఉన్నారు. కాగా ఈనెల 17న మున్సిపల్ వార్డులలో రిజర్వేషన్లను ప్రకటించగా ఎస్టి–2, ఎస్సి–4, బీసీ–6, అన్ రిజర్వుడ్–12 గా ఖరారు చేశారు. అంతేకాకుండా మున్సిపల్ చైర్మన్ బీసీ మహిళకు కేటాయించారు. ఇక మున్సిపల్ పోరులో ఆ చైర్మన్ స్థానాన్ని ఎవరు అధిరోహించనున్నారనే ఉత్కంఠ నెలకొంది.

### మొదలైన మున్సిపాలిటీ ప్రస్థానం

1986లో ఇల్లందు మున్సిపాలిటీగా ఏర్పాటైంది. అంతకుముందు పంచాయతీగా కొనసాగింది. అప్పటి రాజకీయ సమీకరణాల నేపథ్యంలో 1986లో రాష్ట్ర ప్రభుత్వం ఇల్లందును మున్సిపాలిటీగా ఏర్పాటు చేసింది. అప్పటినుండి ఆరు దఫాలుగా ఎన్నికలు జరిగాయి. ప్రస్తుతం ఏడవ దఫా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సంసిద్ధమైంది. ఈసారి మున్సిపల్ చైర్ పర్సన్ ఎవరూ కానున్నారో తెలియాల్సి ఉంది. 1987లో మొదటిసారి జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో సిపియం అభ్యర్థి వై. వినయ్ కుమార్ ఇల్లందు మున్సిపల్ తొలి చైర్మన్ అయ్యారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చొప్పరి రాజమల్లు, తరువాత టిడిపి అభ్యర్థి యదళ్లపల్లి అనసూయ, నాలుగోసారి కాంగ్రెస్ అభ్యర్థి మొల బాబు, ఐదోసారి కాంగ్రెస్ అభ్యర్థి మడత రమ వెంకట్ గౌడ్, ఆరవసారి బిఆర్ఎస్ అభ్యర్థి దమ్మాలపాటి వెంకటేశ్వరరావు లు చైర్మన్గా కొనసాగారు. ఇల్లందులో మాత్రం మూడు దఫాలుగా కాంగ్రెస్, ఒకసారి సిపిఎం, టిడిపి, బిఆర్ఎస్ లు మున్సిపాలిటీలో వారి బలాలను నిరూపించుకున్నారు. ఏడవ సారి జరుగనున్న ఎన్నికలను అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలతో పాటు బిజెపి, సిపిఎం, సిపిఐ, ఇద్దరు పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు సైతం పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది.

### కోల్పోయిన సిట్టింగ్ స్థానాలు

మున్సిపాలిటీలో గత పాలకవర్గంలో పోటీ చేసి విజయం సాధించిన వారు మరల అదే వార్డు నుండి పోటీ చేసేందుకు రిజర్వేషన్లు అడ్డుగా మారాయి. మూడవ వార్డు ఎస్టి రిజర్వేషన్ కావడంతో మాజీ కౌన్సిలర్ కొక్కు నాగేశ్వరరావు, 4వ వార్డు అన్ రిజర్వుడు మహిళ కావడంతో మాజీ కౌన్సిలర్ సయ్యద్ ఆజామ్, 10వ వార్డు బీసీ రిజర్వేషన్ అవ్వడంతో మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, 11వ వార్డు ఎస్టి మహిళగా రిజర్వేషన్ అవడంతో మాజీ కౌన్సిలర్ జెకె శ్రీనివాస్, 12వ వార్డు ఎస్సి మహిళ రిజర్వేషన్ కాగా మాజీ కౌన్సిలర్ సిలివేరు అనిత, 21వ వార్డు ఎస్సీ రిజర్వేషన్ అవడంతో మాజీ కౌన్సిలర్ కొండపల్లి సరిత, 24వ వార్డు ఎస్సి మహిళకు రిజర్వేషన్ కాగా మాజీ కౌన్సిలర్ వాంకుడోత్ తార మరల అదే వార్డు నుండి పోటీ చేసే అవకాశం లేదు. దీంతో వారు వేరే వార్డుల వైపు చూస్తున్నట్లు తెలుస్తుంది. రిజర్వేషన్ల పరంగా ఏ వార్డులో పోటీ చేస్తే గెలిచే అవకాశాలు ఉన్నాయని వారి సన్నిహితులతో చర్చించుకుంటున్నట్లు సమాచారం.

### పార్టీల బాధ్యులు ఎవరి వైపో

అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ తో పాటు ఇతర పార్టీలకు చెందిన వారిని మున్సిపల్ చైర్మన్ గా ఎవరిని ఆయా పార్టీల బాధ్యులు ప్రకటిస్తారనేది స్పష్టత రాని పరిస్థితి నెలకొంది. పార్టీలపరంగా కాకుండా ఇల్లందు మున్సిపల్ చైర్మన్ కోసం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, మాజీ వైస్ చైర్మన్ మడత రమ వెంకట్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి భార్య వెంకటలక్ష్మి, కొండపల్లి గణేష్ భార్య సరిత, పింగళి నరేష్ భార్య అనుహ్య ల పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నప్పటికీ మిగిలిన నాయకులు సైతం వారి స్థాయిలో పైరవీలు సులువు చేసి చైర్పర్సన్ ను దక్కించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. కానీ ఆ పార్టీలో బాధ్యులు ఎవరికి చైర్ పర్సన్ గా అవకాశం ఇస్తారో అనేది స్పష్టత రావాల్సి ఉంది.

### చైర్ పర్సన్ కావాలంటే కౌన్సిలర్ తప్పనిసరి

1987 నుండి మూడు దఫాలుగా వార్డు కౌన్సిలర్ తో పాటు చైర్మన్ కు మున్సిపల్ ఓటర్లు రెండు ఓట్లు వేసి అవకాశం ఉండేది. కానీ కాంగ్రెస్ హయాంలో రెండు ఓట్లను తీసేసి కౌన్సిలర్గా గెలిచిన వారే మెజార్టీ కౌన్సిలర్లు మద్దతుతో చైర్మన్ గా ఎన్నుకోవడం జరుగుతుంది. కానీ ఇల్లందు మున్సిపల్ చైర్మన్ కోసం ఎవరు ఆశపెట్టుకున్నప్పటికీ ఆయా పార్టీల వారు ముందస్తుగా అభ్యర్థిని ప్రకటించినప్పటికీ ఆ అభ్యర్థి తప్పనిసరిగా వార్డు కౌన్సిలర్ గా గెలిస్తేనే చైర్ పర్సన్ అవ్వడం సాధ్యమవుతుంది. కానీ ముఖ్యంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్యనే ప్రధాన పోటీ ఉండనున్నట్లు తెలుస్తుంది. సిపిఎం, బిజెపి, సిపిఐ పార్టీలతోపాటు స్వతంత్రులు కూడా వారి బలాన్ని నిరూపించుకునేందుకు పురపోరుకు సిద్ధమవుతున్నారు. ఏది ఏమైనా ఇల్లందు మున్సిపల్ ప్రజలు ఏ పార్టీని ఆదరించి ఎవరిని చైర్ పర్సన్ పీఠంపై కూర్చోబెడతారో అనేది తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి ఉండాల్సిందే.

# అన్నపురెడ్డిపల్లిలో కోతుల బెడదకు వినూత్న పరిష్కారం

♦ * ఎలుగుబంటి ఆకార దుస్తులతో కోతులను అడవికి తరిమే ప్రయత్నం

**అన్నపురెడ్డిపల్లి, జనవరి 17, ప్రజా జ్యోతి :** అన్నపురెడ్డిపల్లి గ్రామంలో కొంతకాలంగా కోతుల బెడద తీవ్రంగా మారి పంటలు, ఇళ్లపై దాడులు చేయడంతో పాటు ప్రజల నిత్యజీవితానికి అంతరాయం కలిగిస్తోంది. ఈ సమస్యకు పరిష్కారం చూపే దిశగా గ్రామంలో వినూత్న ప్రయత్నాన్ని ప్రారంభించారు. హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మారగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కోతులను గ్రామ పరిసరాల నుంచి అడవుల వైపు తరిమే లక్ష్యంతో ఎలుగుబంటి ఆకారంలో ప్రత్యేక దుస్తులను ఉపయోగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ విధానం ద్వారా కోతులు గ్రామానికి దూరంగా వెళ్లేలా చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఈ చర్యలు కొనసాగుతుండగా, రానున్న రోజుల్లో కోతుల బెడద పూర్తిస్థాయిలో తగ్గుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సమస్యపై స్పందించి వినూత్నంగా పరిష్కారం చూపేందుకు చేసిన ఈ ప్రయత్నం గ్రామస్థుల ప్రశంసలు పొందుతోంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లకావత్ లక్ష్మి, ఉప సర్పంచ్ అశోక్, పంచాయతీ సెక్రటరీ, ఎంఎస్ఆర్ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, పలువురు గ్రామస్తులు పాల్గొని తమ సహకారం అందించారు. సంబంధిత అధికారుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.





# రైతు బావుంటే.. రాష్ట్రం బావుంటుంది

- అంకితభావంతో పనిచేస్తే భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా ఉంటాం
- అవసరమైన ప్రతి ఒక్కరికి సంక్షేమం అందాల్సిందే
- మన దేశంలో ఉన్న వనరులు అవకాశాలు యువత ఏ దేశానికి లేదు
- 10 లక్షల ఎకరాలలో పామాయిల్ పంటను సాగు చేసే లక్ష్యంతో ముందు కెళ్తున్నాం
- నలుగురు ముఖ్యమంత్రిలతో పనిచేశా ఎవరి ప్రత్యేకత వారిది
- దేశ రాజధానిలో మనుషులు జీవించ లేని పరిస్థితి వస్తుంది
- భూమాతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది
- గోదావరిలో నౌకాయాణానికి ప్రణాళికలు రూపొందిస్తాం
- కోకోనట్ బోర్డ్....ఆయిల్ ఫామ్ రిఫైనరీల కోసం ప్రయత్నిస్తున్నాం
- రహదారులు, ఎయిర్, రైల్వే, నౌకాయానం అనుసంధానం చేస్తే మరింత అభివృద్ధి సాధిస్తాం
- శ్రీరామనవమి రోజు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రామాలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- రేవంత్ రెడ్డి కిందిస్థాయి నుంచి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన తీరు యువరాజకీయ వేత్తలకు స్ఫూర్తి.....రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత శాఖా మంత్రి తుమ్మల





**అశ్వారావుపేట, జనవరి 17, ప్రజాజ్యోతి** : రైతు బావుంటే రాష్ట్రం బావుంటుందని వ్యాపారం రాజకీయం ఉద్యోగం ఏదైనా సమాజం పట్ల అంకితభావంతో పనిచేస్తే భవిష్యత్ తరాలకు ఆదర్శంగా ఉంటామని అప్పుడే మనం, మన కుటుంబం, మన రాష్ట్రం ఆనందంగా ఉంటుందని ఇది స్వయంకృషితోనే సాధ్యమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఉదయం మండలంలోని గంగారంలో తమ వ్యవసాయ క్షేత్రంలో మీడియా మిత్రులతో ఆయన చిట్ చాట్ నిర్వహించారు. మన దేశమే వ్యవసాయ ఆధారిత దేశమని అందుకే తెలంగాణ రాష్ట్రంలోని ప్రజాప్రభుత్వం వ్యవసాయనికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రతి అంశం రైతు చుట్టూనే అల్లుకొని ఉంటుందని రైతు అర్థికంగా అభివృద్ధి చెందితే సమాజంలోని అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయని, రైతులకు అందించే అభివృద్ధి సంక్షేమ విషయంలో వెనకడిగేసే ప్రసక్తే లేదన్నారు. భూమాతనే రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వ్యవసాయానికి ఎక్కువగా ఎరువులు, పురుగుమందులు వాడకుండా సేంద్రియ వ్యవసాయం చేసేలా రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆయిల్ ఫామ్ గాని పంట గతంలో సత్తుపల్లి నియోజకవర్గానికి మాత్రమే పరిమితమైందని, కానీ నేడు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో 10 వేల ఎకరాల పైన పంట సాగుతుందన్నారు. రాబోయే మూడు సంవత్సరాల్లో అన్ని జిల్లాల్లోనూ పామాయిల్ ఫ్యాక్టరీలను తీసుకొచ్చేలా ప్రయత్నిస్తున్నామని రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల ఎకరాల ఆయిల్ ఫామ్ సాగు చేయటమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామన్నారు. పంటకు గ్యారెంటీ ఉంటే రైతుకు ఇబ్బంది లేదని అటువంటి పంట ఆయిల్ ఫామ్ కాబట్టి రైతులు ఆసక్తి చూపుతున్నారన్నారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లు వస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని సంపద పెంచాలి అంటే వ్యవసాయం ఒకటే ప్రధాన మార్గమన్నారు. ఈ ప్రాంతంలో కోకోనట్ బోర్డు, ఆయిల్ ఫామ్ రిఫైనరీకి ప్రయత్నిస్తున్నామన్నారు. సన్నధాన్యానికి రూ.500 రూపాయలు బానిస ఇవ్వటం వల్ల ఉత్పత్తి పెరిగిందని తద్వారా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న సన్న బియ్యం పథకానికి ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రైతు వేదికలకు సోలార్ సిస్టం ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాజకీయాలు వ్యక్తిగత స్వార్థంతో చేస్తే భవిష్యత్ తరాలకు నష్టం చేసిన వారిమవుతామని, చేసే ప్రతి పని చిత్తశుద్ధితో చేయాలన్నారు.

**శ్రీరామనవమి రోజు రామాలయం అభివృద్ధి పనులకు శ్రీకారం**

గత ప్రభుత్వంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలం రామాలయం అభివృద్ధి పనులకు కార్యాచరణ ప్రారంభించిన నిధులు లేమి నోచుకోలేదని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి రామాలయం అభివృద్ధి సమస్యను తీసుకెళ్లిన వెంటనే స్థల సేకరణకు రూ.60 కోట్లు నిధులను కేటాయించరన్నారు రాబోయే శ్రీరామనవమి రోజు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టమన్నారు.

**గోదావరిలో నౌకాయాణానికి ప్రణాళికల రూపొందిస్తాం**

పోలవరం నిలువ నీరు భద్రాచలం వరకు ఉంటుందని సీతారామ ప్రాజెక్టుతో అనుసంధానం చేసి నౌకాయానానికి కూడా ప్రాణాలికలు రూపొందిస్తున్నామన్నారు. రహదారులు ఎయిర్ రైల్వే నౌకాయానం అనుసంధానం చేయడం ద్వారా మరింత అభివృద్ధి సాధిస్తామన్నారు.

**సూర్యాపేట నుండి అశ్వారావుపేట వరకు నాలుగు లైన్ల రహదారి**

సూర్యాపేట నుండి అశ్వారావుపేట వరకు ప్రస్తుతం ఉన్న రహదారిని జాతీయ రహదారిని నాలుగు లైన్లుగా విస్తరించేందుకు అనుమతులు వచ్చాయన్నారు. ఈ రహదారిని జీలుగుమిల్లి నుండి పోలవరం వెళ్లే జాతీయ రహదారికి అనుసంధానం చేయడం ద్వారా గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారికి కూడా కనెక్టివిటీ పెరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో ఈ రహదారి అందుబాటులోకి వస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు.


## మైనార్టీల అభ్యున్నతికి పాటుపడేది కాంగ్రెస్ పార్టీ



**ఇల్లందు, జనవరి 17, ప్రజాజ్యోతి:** మైనార్టీల అభ్యున్నతికి పాటుపడేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న స్పష్టం చేశారు. శనివారం కొత్తగూడెంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మైనార్టీలకు నాటి నుంచి నేటి వరకు పెద్దపీట వేస్తూ వచ్చిందన్నారు. రాష్ట్రపతి, ముఖ్యమంత్రి వంటి అనేక పదవులను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. మైనార్టీలు అంటేనే కాంగ్రెస్ అని, త్వరలో జరగనున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో అందరూ ఐక్యతగా పనిచేసే కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. అనంతరం డిసిసి అధ్యక్షురాలిని శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో డిసిసి మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ ఖాన్, మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి యండి ఇబ్రహీమ్, నాయకులు నయీమ్, అల్లాబక్ష, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు సంపత్, విల్సన్, కన్ను, తదితరులు పాల్గొన్నారు.

## అనుకున్నదొకటి.... అయినదొక్కటి

- రిజర్వేషన్ల కేటాయింపుతో తీవ్ర నిరాశకు గురైన ఆశావాహులు



**అశ్వారావుపేట, జనవరి 17, ప్రజాజ్యోతి:** ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న మున్సిపల్ ఎన్నికల సమయం రానేవచ్చేసింది. అయితే ఈ ఎన్నికల రిజర్వేషన్ల కోసం ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పార్టీల సీనియర్ నాయకులు ఆశావాహులకు ఈ రిజర్వేషన్లు తీవ్ర నిరాశకు గురిచేశాయి. కొత్తగా ప్రకటించిన రిజర్వేషన్ల ప్రక్రియలో సీనియర్లకు తమకు అనుకూలించిన విధంగా లేవని అసహనం ఎక్కువ మంది నేతల నుంచి వ్యక్తమవుతుంది. పార్టీ కోసం ఎంతో కష్టపడుతూ ఆశగా ఎదురు చూస్తున్న వారి పరిస్థితి మారిపోయిందంటు,నాయకులు, నేతలు నిరాశ, నిస్పృహ వ్యక్తం చేస్తున్నారు. అయితే ఎక్కువగా బిసి, ఓసీ వర్గాల్లో ఈ రిజర్వేషన్ల ప్రక్రియ తీవ్ర నిరాశను మిగిల్చిందనే చెప్పాలి. ఎన్నికల బరిలో దిగి ఎలా అయినా సత్తా చూపించాలని సర్వం సిద్ధం చేసుకున్న తమకు ఈ రిజర్వేషన్లు భంగపాటును కలగజేసిందంటు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా శనివారం ఉదయం ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియ వెలువడడంతో ఇంకా షెడ్యూల్ రావడమే మిగిలింది. గెలుపు కోసం ఎవరు ఏ విధంగా పావులు కదుపుతారనేది ఆసక్తిగా మారడంతో పాటు రిజర్వేషన్లు తారుమారు కావడంతో ఎవరు ఎవరికి బలమవుతారో.... బలహీనమవుతారో అనే అంశాలు రాజకీయంగా వేడెక్కిస్తున్నాయి. **అశ్వారావుపేట మున్సిపాలిటీ మొత్తం** 22 వార్డులు ఉండగా ఎస్టీలకు 3(మహిళ 2, జనరల్ 1), ఎస్సీలకు, 4 (మహిళ 2, జనరల్ 2), బీసీలకు4 (మహిళ 2, జనరల్ 2), అన్ రిజర్వ్ మహిళా జనరల్ 6, జనరల్ 5 వార్డులను కేటాయించారు. ఎస్టీ మహిళా విభాగంలో 12వ వార్డు, ఎస్టీ జనరల్ లో 9, 14 వార్డులు, ఎస్సీ మహిళా విభాగంలో 2,21, 14 వార్డులు, జనరల్ విభాగంలో 7, 22, బీసీ మహిళా విభాగంలో 4,5, జనరల్ 1,3, జనరల్ మహిళా విభాగంలో 6,8, 15, 16, 17,20 జనరల్ 10,11,13,18,19

# పేదల సంక్షేమానికి సర్కార్ పెద్దపీట

- -కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వెల్లడి



**బూర్గంపహాడ్, జనవరి 17, (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలతో పేదల ముఖాల్లో చిరునవ్వులు విరబూస్తున్నాయని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం బూర్గంపాడు మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు లబ్ధిదారులకు 27కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించిన చెక్కులతో పాటు, అనారోగ్య కారణాలతో చికిత్స పొందిన వారికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్వయంగా అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహం ఆర్థికంగా భారంగా మారకూడదని, ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉండి, వైద్య ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ ఒక వరమని, బాధితుల దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి నిధులు మంజూరు చేయిస్తున్నామని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడటమే తమ లక్ష్యమని, రాజకీయాలకు అతీతంగా ప్రతి పేదవాడికి న్యాయం చేస్తామని పాయం వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. అనంతరం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలోని సందర్శించి మొట్టమొదటిసారి సారపాకకు చెందిన భానోత్ మమత అనే మహిళకు సిజేరియన్ ఆపరేషన్ చేసి పండంటి మగబిడ్డకు పురుడు పోసిన వైద్యులను అభినందించారు. అదేవిధంగా నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రసాద్,ఎంపీడీవో జమలారెడ్డి, మండలంలోని ప్రజా ప్రతినిధులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వివాహిత అనుమానాస్పద మృతి



**చర్ల , జనవరి 17:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శనివారం సాయి నగర్ కాలనీకి చెందిన వివాహిత మహిళ సోడి నాగమణి అనుమానాస్పద స్థితిలో మృతి చెందగ విషయం తెలుసుకున్న స్థానికులు చర్ల పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వగా ఘటన స్థలానికి చర్ల సీఐ రాజు వర్మ చేరుకొని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని చర్ల సి ఐ రాజ్ వర్మ తెలియజేశారు.

## పురవీధుల్లో శివ పార్వతుల ఊరేగింపు



**చర్ల , జనవరి 17:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శనివారం మాస శివరాత్రి సందర్భంగా పాత చర్ల లోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలోని కళ్యాణ మూర్తులను చర్ల లోని పురవీధుల్లో ఊరేగింపు గా నిర్వహించారు. ఈ ఊరేగింపులో చర్ల ప్రజలు పాల్గొని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి యొక్క కరుణాకటాక్షాలు పొందారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ వారు గుత్తుల శ్రీనివాసరావు , జల్దాని గోగిరాజు , ముదిగొండ సతీష్ పాల్గొన్నారు.<

## మున్సిపాలిటీ అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ దే



**ఇల్లందు, జనవరి 17, ప్రజాజ్యోతి:** మున్సిపాలిటీ అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ దేనని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ అన్నారు. ఇల్లందు మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా, మున్సిపాలిటీలో బిఆర్ఎస్ జండా మళ్ళీ ఎగరాలని కోరుతూ శనివారం మున్సిపల్ పరిధిలోని 11, 12, 13, 14, 15, 16, 17, 18 వార్డులలో మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ తో కలిసి విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా పట్టణాన్ని సంక్షోభంలో నెట్టడం జరిగిందని, మున్సిపల్ ఎన్నికలలో ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అభ్యర్థిస్తారని విమర్శించారు. రెండు సంవత్సరాల కాలంలో ఇల్లందు మున్సిపాలిటీకి ఇచ్చిన నిధులు చేసిన అభివృద్ధిని చూపించి ఓట్లు అడగాలన్నారు. ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన నిధులకు శంకుస్థాపన చేసిన శిలాఫలకాలకు మార్చి మార్చి మరల శంకుస్థాపనలు చేస్తున్నారే తప్ప ఇల్లందు మున్సిపాలిటీకి తీసుకువచ్చింది ఏమిటి అని ఒక్కసారి ఓటర్లు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ జబ్బార్, సీనియర్ నాయకులు సిలివేరు సత్యనారాయణ, పరిచూరి వెంకటేశ్వర్లు, అబ్దుల్ నబీ, మాజీ కౌన్సిలర్లు జెకె శ్రీనివాస్, కడకంచి పద్మ, సంద బిందు, చీమల సుజాత, పాబోలు స్వాతి, నాయకులు గిన్నారపు రాజేష్, రాచపల్లి శ్రీను, చాంద్ పాషా, సర్దార్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో బహిరంగ వేలం ప్రకటన

- * మహాశివరాత్రి ఉత్సవాలకు సంబంధించిన ప్రత్యేక బహిరంగ వేలం



**అన్నపురెడ్డిపల్లి, జనవరి 17, ప్రజా జ్యోతి :** అన్నపురెడ్డిపల్లి గ్రామం మరియు మండల పరిధిలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివారి దేవస్థానంలో రాబోయే మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహణకు అనుబంధంగా వివిధ వస్తువులు, సేవలు మరియు సౌకర్యాల కోసం బహిరంగ వేలం నిర్వహించనున్నారు. దేవస్థానం పరిధిలో ఫిబ్రవరి 14 నుండి 16, 2026 వరకు ఘనంగా జరగబోయే మహాశివరాత్రి ఉత్సవాల్లో భక్తుల సౌకర్యార్థం, పూజా సామాగ్రి, టెంకాయలు, ప్రసాదం, వాహన పార్కింగ్, వంట సామాగ్రి, లైటింగ్ మరియు సౌండ్ సిస్టం వంటి అంశాలను బహిరంగ వేలం ద్వారా అప్పగించనున్నారు. **బహిరంగ వేలం వివరాలు:** ఈ బహిరంగ వేలాలు రెండు విడతలుగా నిర్వహించబడతాయి: వెలం–I: ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు వెలం–II: మధ్యాహ్నం 1 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు బహిరంగ వేలానికి సీల్డ్ కొటేషన్స్ మరియు అంశాలు: 1. రంగులు సరఫరా చేయుట 2. వేయటం / లేబర్ చార్జీలు 3. దేవాలయం పూల అలంకరణ మరియు పూల దండ్ల సరఫరా 4. టెంట్ సామాగ్రి మరియు వంట సామాగ్రి సరఫరా 5. లైటింగ్ మరియు సౌండ్ సిస్టం ఏర్పాటు 6. టెండర్స్, క్లాత్ సీలింగ్ ఏర్పాటు 7. అన్నదానముకు వంటలు చేయుటకు 8. క్యూ లైన్ లో భారీ గేట్లు నిర్వహణ 9. కూలి పనులు 10. పార్శుద్ధ్య పనులు, కూలీల ఏర్పాటు 11. టెంకాయలు, పూజా సామాగ్రి, ప్రసాద విక్రయం వేలానికి సంబంధించిన సీల్ కవర్లు: జనవరి 19, 2026న ఉదయం 11 గంటలకు దేవస్థాన కార్యాలయంలో సమర్పించాలి వేలంలో అర్హులైనవారు డిపాజిట్ చెల్లించి మాత్రమే పాల్గొనగలరు సంప్రదించవలసిన వివరాలు: ఆలయ చైర్మన్ ఫోన్: 98851 83520 91821 89615.

## సియం కప్ క్రీడలకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

- మండల విద్యాశాఖ అధికారి పరిటాల వెంకటరమణ



**చర్ల, జనవరి 17:(ప్రజా జ్యోతి ):** చర్ల మండల పరిధిలోని నిర్వహిస్తున్న సీఎం కప్పు గ్రామస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనదలచిన క్రీడాకారులు తప్పనిసరిగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి పరిటాల వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు ఈ క్రీడా పోటీలు జనవరి 20 నుంచి ప్రారంభమవుతాయని కొయ్యూరు, చర్ల, సత్యనారాయణపురం, పెదమిసులేరు, నాలుగు క్లస్టర్లలో నిర్వహించబడతాయని ఆ క్లస్టర్ ఇన్చార్జిలు పాఠశాలలోని వ్యాయామ ఉపాధ్యాయుల ద్వారా లేదా నేరుగా ఆన్లైన్ చేసుకోవచ్చని తెలియజేశారు. ఆయా క్లస్టర్లకు సమీపంలో గల క్రీడా మైదానాలలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, పోటీలు నిర్వహించబడతాయి అని ఈ కార్యక్రమంలో భాగంగా ఆయా క్లస్టర్లలో ర్యాలీలు నిర్వహించబడతాయి అని ఈ ర్యాలీలను సర్పంచ్ లు , వార్డు సభ్యులు క్రీడాకారులు గ్రామస్తులు అధికారులు, ప్రజా ప్రతినిధుల, సమన్వయంతో గ్రామ కార్యదర్శులు విజయవంతం చేయాలని చర్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఈదయ్య గారు తెలియజేశారు. గ్రామస్థాయి, మండల స్థాయి క్రీడ నిర్వాణకు ఇన్చార్జులుగా ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పి శ్రీనివాస్ డి హేమ పి శ్రీనివాసరావు, ఏ ఈశ్వర్ నిర్వహిస్తారని మండల విద్యాశాఖ అధికారి పేర్కొన్నారు. క్రీడాకారులు వెంటనే తమ పేర్లను ఆన్లైన్లో నమోదు చేసుకోగలరు అని తెలియచేసారు .

## టిపిటిఎస్ యూనియన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

- పీఆర్సీ ఫిట్ మెంట్ వెంటనే ప్రకటించాలి
- గిరిజన సంక్షేమ శాఖలోని పండిట్, పీఈటీ పోస్టులను అప్ గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలి

**టేకులపల్లి,జనవరి17,ప్రజాజ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రెండున్నర సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న పీఆర్సీ ఫిట్ మెంట్ ను వెంటనే ప్రకటించాలని, గిరిజన సంక్షేమ శాఖలోని పండిట్, పీఈటీ పోస్టులను అప్ గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ హరిలాల్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల గంగారంలో జరిగిన తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులకు సమ్మె కాలంలో ఇచ్చిన హామీ ప్రకారం సమ్మె కాలం జీతాన్ని చెల్లించి, వారికి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని ఆయన అన్నారు. గిరిజన సంక్షేమ శాఖలోని సిఆర్టిలకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు హెల్త్ కార్డులను వెంటనే మంజూరు చేయాలి అలాగే పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు డి.జగన్,టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పి.సమ్మయ్య, ఉపాధ్యా యులు బి.వెంకటేశ్వర్లు, బి.వాల్యానాయక్,బి.కస్నా నాయక్, మోకాల శ్రీనివాస రావు,డి.వీరన్న, ఎం.రాంబా బు, టి.రామారావు, కె.రమేష్, బి.శ్రీవాణి, జి.బిచ్చ, బి.వీరన్న, జానయ్య పాల్గొన్నారు.





కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ గా మారిన తర్వాత జరగనున్న తొలి ఎన్నికల్లో మేయర్ పదవిని ఎస్టీ జనరల్ కు కేటాయిస్తూ శనివారం తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అనూహ్యమైన ఈ రిజర్వేషన్ తో జిల్లా రాజకీయాల్లో సహజంగానే ఆసక్తి పెరిగింది. మేయర్ పీఠం ఎవరికి దక్కబోతోందన్న అంశంపై రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో కామ్రేడ్ గుగులోత్ ధర్మానాయక్ కుమార్తె విజయబాయి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. రాజకీయ వర్గాల సమాచారం ప్రకారం, తొలుత ఆమెకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ పదవిని ఇవ్వాలన్న ఆలోచన కూడా పరిశీలనలోకి వచ్చింది.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి






కొత్త గూడెంకు కొత్త నాయకురాలి ఎంట్రీ..

# జడ్పీ కాదు.. మేయర్ పీఠమే..

రాజకీయ వర్గాల సమాచారం ప్రకారం, తొలుత ఆమెకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ పదవిని ఇవ్వాలన్న ఆలోచన కూడా పరిశీలనలోకి వచ్చింది. అయితే కొత్తగా కార్పొరేషన్ గా ఏర్పడిన కొత్తగూడెంకు పరిపాలనా స్థిరత్వం అవసరమన్న అంచనాతో, జడ్పీ కంటే మేయర్ పదవే ఎక్కువ ప్రభావవంతమని కాంగ్రెస్ అధిష్టానం భావించినట్టు తెలుస్తోంది. అదే నేపథ్యంలో ఆలోచన మేయర్ పీఠం వైపు మళ్లినట్టు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో ముందుగా ఆమెను మంగపేట కార్పొరేటర్ గా పోటీ చేసి, అనంతరం మేయర్ బాధ్యతలు చేపట్టేలా పార్టీ వ్యూహం ఉండవచ్చన్న చర్చ సాగుతోంది. గతంలో వైరా నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా విజయబాయి పేరు పరిశీలనకు వచ్చినప్పటికీ, అప్పటి రాజకీయ పరిస్థితుల కారణంగా అవకాశం దక్కలేదు. అనూహ్యంగా రాందాస్ నాయక్ కు ఆ అవకాశం లభించింది. ఆ సమయంలో భవిష్యత్తులో తగిన రాజకీయ అవకాశం కల్పిస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు పార్టీ నేతలు విజయబాయి కి హామీ ఇచ్చినట్టు అప్పట్లో ప్రచారం జరిగింది. ఇప్పుడు ఆ హామీ అమలు దిశగా అడుగులు పడుతున్నాయన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో ఉంది. ఈ ప్రక్రియలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాత్ర కీలకమని కూడా చర్చ జరుగుతోంది. అయితే విజయబాయి కుటుంబ నేపథ్యం కూడా ఈ చర్చల్లో ఒక అంశంగా మారింది. ఆమె తండ్రి గుగులోత్ ధర్మానాయక్ రాష్ట్ర స్థాయిలో కమ్యూనిస్టు ఉద్యమాల్లో క్రియాశీల పాత్ర పోషించిన భద్రాద్రి జిల్లా నేతగా గుర్తింపు పొందారు. ఆ నేపథ్యం కారణంగా కమ్యూనిస్టు వర్గాల్లోనూ ఆమెపై కొంత అనుకూలత ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఇదిలా ఉండగా, కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రస్తుతం సీపీఐ ఎమ్మెల్యే ఉండటంతో, రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రధానంగా కాంగ్రెస్ – సీపీఐ మధ్య పోటీ లేదా పొత్తు అంశం కీలకంగా మారనుంది. ప్రస్తుతం కాంగ్రెస్ అధిష్టానం పరిశీలిస్తున్న అభ్యర్థి ఒక కమ్యూనిస్టు వంశానికి చెందిన వ్యక్తి కావడంతో, సీపీఐ నాయకత్వంలోనూ ఈ అంశంపై సానుభూతి ఉందన్న చర్చ సాగుతోంది. అయితే మరోవైపు, సీపీఐ పార్టీ తన రాజకీయ ఉనికిని నిలబెట్టుకోవాలంటే మేయర్ అభ్యర్థి తమ వాడే కావాలన్న పట్టు పట్టడం కూడా సహజమేనని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఉన్నట్టే ఈసారి కూడా మేయర్ ఎన్నికల్లో పొత్తుతో ముందుకు వెళ్లి విజయబాయినే మేయర్ చేయాలా..? లేక సీపీఐ సింగిల్ గా పోటీ చేసి పోటీని తీవ్రతరం చేస్తుందా..? అన్నది ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉండగా, ఇవాళ ఖమ్మంలో జరుగుతున్న సీపీఐ వందేళ్ల సభకు కాంగ్రెస్ రాష్ట్ర అధిష్టానం హాజరయ్యే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ సభకు సంబంధించి రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ నాయకత్వం ఖమ్మం రానున్న నేపథ్యంలో, కొత్తగూడెం మేయర్ ఎంపిక, కాంగ్రెస్ – సీపీఐ మధ్య సమన్వయం, పొత్తు అంశాలపై అనధికారిక చర్చలు జరిగే అవకాశం ఉందన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ విషయంలో తుది నిర్ణయం ఇంకా అధికారికంగా వెలువడలేదు. మొత్తంగా చూస్తే, కొత్తగూడెం కార్పొరేషన్ తొలి మేయర్ ఎంపికపై రిజర్వేషన్, నాయకత్వ అవసరం, పార్టీ వ్యూహాలు, పొత్తుల రాజకీయాలు అన్నీ కలిసి ఈ అంశాన్ని జిల్లా రాజకీయాల్లో ప్రధాన చర్చాంశంగా మార్చుతున్నాయి. నేడో, రేపో ఈ విషయంలో పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.




# ఇల్లందు మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్లు ఖరారు



**ఇల్లందు, జనవరి 17, ప్రజాజ్యోతి:** ఇల్లందు మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని వార్డులకు సంబంధించిన రిజర్వేషన్ ప్రక్రియను శనివారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్ లాటరీ పద్ధతిలో నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనల మేరకు పూర్తి పారదర్శకతతో ఈ ప్రక్రియను నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారుల సమక్షంలో లాటరీ ప్రక్రియ కొనసాగినట్లు పేర్కొన్నారు. ఇల్లందు మున్సిపాలిటీలో మొత్తం 24 వార్డులు ఉండగా, వాటిలో షెడ్యూల్డ్ ట్రైబ్స్ (ఎస్టీ)కు 2 వార్డులు, షెడ్యూల్డ్ కాస్ట్స్ (ఎస్సీ)కు 4 వార్డులు, బ్యాక్‌వర్డ్ క్లాసెస్ (బీసీ)కు 6 వార్డులు, సాధారణ మహిళలకు 6 వార్డులు, అన్‌రిజర్వ్డ్ కేటగిరీలో 6 వార్డులు కేటాయించినట్లు తెలిపారు. ఎస్టీకి కేటాయించిన 2 వార్డులలో వార్డు నెంబర్లు 11, 3గా ఖరారయ్యాయని, ఇందులో ఎస్టీ మహిళలకు వార్డు నెంబర్ 11, ఎస్టీ జనరల్‌కు వార్డు నెంబర్ 3 కేటాయించారన్నారు. ఎస్సీకి మొత్తం 4 వార్డులు రిజర్వ్ చేయగా వార్డు నెంబర్లు 24, 12, 21, 14గా నిర్ణయించగా, వీటిలో ఎస్సీ మహిళలకు 12, 24 వార్డులు, ఎస్సీ జనరల్‌కు 21, 14 వార్డులు కేటాయించినట్లు తెలిపారు. బ్యాక్‌వర్డ్ క్లాసెస్ (బీసీ) కేటగిరీలో 6 వార్డులు రిజర్వ్ వార్డు నెంబర్లు 13, 10, 15, 2, 17, 9గా ఖరారయ్యాయని, ఇందులో బీసీ మహిళలకు 9, 2, 15 వార్డులు, బీసీ జనరల్‌కు 13, 10, 17 వార్డులు కేటాయించినట్లు పేర్కొన్నారు. సాధారణ మహిళలకు మొత్తం 6 వార్డులు రిజర్వ్ వార్డు నెంబర్లు 16, 4, 6, 19, 5, 18గా నిర్ణయించడం జరిగిందన్నారు. అన్‌రిజర్వ్డ్ కేటగిరీలో మొత్తం 6 వార్డులలో 8, 7, 23, 1, 20, 22 గా ఖరారైనట్లు తెలిపారు. 2011 జనాభా ప్రాతిపదికన బీసీ డెడికేషన్ కమిషన్ నివేదికను అనుసరిస్తూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా ఇల్లందు మున్సిపాలిటీ వార్డులకు రిజర్వేషన్లు కేటాయించినట్లు స్పష్టం చేశారు. లాటరీ పద్ధతిలో ఖరారైన ఈ రిజర్వేషన్ల పూర్తి వివరాలను ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు నివేదించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సంబంధిత మున్సిపల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకే మద్దతు

♦ -పార్టీ ఏదైనా బీసీ అభ్యర్థులు గెలుపుకు కృషి చేస్తా: మడత వెంకట్ గౌడ్

**ఇల్లెందు టౌన్, జనవరి 17, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా బీసీ అభ్యర్థులు గెలుపుకు తన మద్దతు ఉంటుందని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ స్పష్టం చేశారు. శనివారం ఏక్తా హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ విషయంలో చేస్తున్న పోరాటంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇల్లెందు మున్సిపల్ ఎన్నికల్లో బిసి అభ్యర్థుల గెలుపుకు శక్తివంతం లేకుండా కృషి చేస్తారని తెలిపారు. ముఖ్యంగా యువతకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధి విషయంలో ఎల్లవేళలా ముందుంటానని ఎన్నికల్లో రిజర్వేషన్ వచ్చిన రాకున్నా బిసి అభ్యర్థుల గెలుపుకు ముందు ఉంటానని స్పష్టం చేశారు. ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధి విషయంలో తమ హయాంలో రూ. 150 కోట్ల నిధులను సమీకరించానని, ఆ నిధులను వినియోగించుకోవడంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు. పార్టీలకు అతీతంగా వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పోరాడుతానని స్పష్టం చేశారు. బీసీ ఉద్యమంలో తన వంతు పాత్రగా ముందుంటారని బీసీలకు న్యాయం చేసే దిశగా పోరాడుతానన్నారు. అనంతరం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మడత రమ మాట్లాడుతూ తమ పాలనలో ఇల్లందు మున్సిపాలిటీ అన్ని వార్డుల్లో మహిళలు తాగునీటి కోసం బిందెలు పట్టుకోకుండా ఇంటింటికి నీటిని సరఫరా చేశామని తెలిపారు. ప్రజల ఆశీస్సులతో రాబోయే ఎన్నికల్లో మళ్లీ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.